ChimataMusic.com

# ఈ గీతం.. సంగీతం

**చిత్రం: మహాలక్ష్మి (1980)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

ఈ గీతం.. సంగీతం..

ఓ చెలీ నా జీవితం

నీ నీడలో నా ప్రణయం.. రసమయం..

హే.. హే..

**చరణం 1:**

కలకల విరిసే కలువలలో.. నీ కనులే చూశాను..

తొలకరి గాలుల అలికిడిలో.. నీ పిలుపే విన్నానూ..

నిద్దురలోనా మెలకువలోనా.. నీకై వేచాను..

ఓహొూ... ఓ ఓ ఓ..

ఈ గీతం.. సంగీతం..

ఓ చెలీ నా జీవితం
నీ నీడలో నా ప్రణయం.. రసమయం..
హా.. హా..

**చరణం 2:**

పలికించే ప్రతి లలిత శృతి.. నీ వలపై మ్రోగింది..
నడయాడే ప్రతి సుందర జతి.. నీ అడుగై సాగింది..

తరుణిమలొలికే నీ చిరునవ్వే.. వరమై దొరికింది..
ఓహొూ.. ఓ ఓ ఓ..

ఈ గీతం..సంగీతం..
ఓ చెలీ నా జీవితం
నీ నీడలో నా ప్రణయం.. రసమయం..
హ.. హ..